
ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీరు

హాజీపూర్,ఆగస్టు10(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపేట వద్ద నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.175 టీఎంసీలకు గాను ప్రస్తుతం 13 టీఎంసీల నీరు చేరింది. ప్రాజెక్టు నీటి మట్టం 148 మీటర్లకు గాను ప్రస్తుతం 145.12 మీటర్ల వరకు నీటి మట్టం చేరింది. ఎగువ నుంచి 6628 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోరూపంలో వస్తుంది. హైదరాబాద్ మెట్రోవాటర్ సప్లైకోసం 285 క్యూసెక్కుల నీరు, రామగుండం ఎన్టీపీసీకోసం 121 క్యూసెక్కుల నీరు వదులుతున్నారు.

'టైగర్ రిజర్వులో గుడిసెలు వేయడం నేరం'

జన్నారం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): టైగర్‌రిజర్వులో గుడిసెలు వేయడం నేరమని ఆదివాసీలకు అటవీ అధికారులు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. టైగర్ జోన్‌లోని ఇందన్‌పల్లి రేంజ్ కవ్వాల బీట్‌లో గల సోనాపూర్ తండాలో రెండు రోజుల క్రితం సోనాపూర్ తండాలో అటవీ భూమిలో ఆదివాసీ, గిరిజనులు గుడెసెలు వేసుకున్నారు. దీంతో రెండు రోజుల క్రితమే పోలీసులు, అటవీశాఖ అధికారులు గుడిసెలు తొలగించారు. అయినప్పటికీ ఆ స్థలాలు తమకే చెందాలని భీష్మించుకొని అక్కడే ఉండడంతో ఆదివారం అటవీశాఖ అధికారులతో పాటు పోలీసులు వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. రేంజ్ అధికారి శ్రీధరాచారి, లక్షెట్టిపేట సీఐ రమణామూర్తి ఆదివాసీ గిరిజనులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అటవీ భూముల్లో గుడెసెలు వేసుకో వడం చట్టరీత్యానేరమని గుడెసెలు కావాలంటే ముందస్తుగా అర్జీలు పెట్టుకోవాలే తప్ప ఆక్రమించొద్దన్నారు. వారి వెంట డిప్యూటీ తహసీల్దార్ రామ్మో హన్, ఎస్ఐ అనూష, దండేపల్లి ఎస్ఐ తహసీనోద్దీన్, ఆర్ఐ భాను చందర్‌తో పాటు ఆదివాసీ గిరిజనులు ఉన్నారు.



రిజర్వేషన్లపై ఉత్కంఠ..

- స్థానిక ఎన్నికల్లో మారనున్న సమీకరణాలు
- జడ్పీ నుంచి సర్పంచ్ వరకు అదే తీరు
- బీసీ రిజర్వేషన్లపై స్పష్టత కరువు
- అయోమయంలో ఆశావహులు

మంచిర్యాల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ అటు ప్రభుత్వంతో పాటు ఇటు రాజకీయ పార్టీల్లోనూ కాక రేపుతోంది. హై కోర్టు సెప్టెంబరు 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హుకుం జారీ చేయడంతో ప్రస్తుతం నాయకుల దృష్టంతా పంచాయతీ ఎన్నికలపైనే కేంద్రీకృతం అయి ఉంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారనుండడంతో ఆశావహుల్లో సమీకరణాలు రోజురోజుకూ మారుతున్నాయి. పంచాయతీ ఎన్నికల కన్నా ముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగనున్నట్లు తెలుస్తుండడంతో ప్రాదేశిక ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న నేతలు రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. తాము పోటీ చేయదల్చుకున్న స్థానంలో రిజర్వేషన్ ఏది అమలవుతుందో స్పష్టత లేక సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల్లో గత ప్రభుత్వం రిజర్వేషన్లను రెండు పర్యాయాలకు వర్తించేలా 2018లో పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే డిసెంబర్‌లో నిర్వహిం చిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు- 2024 ఆమోదం పొందడంతో ఒకేదఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఫలితంగా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో ప్రాదేశిక ఎన్నికల్లో పోటీ చేయాలని ఉత్సాహపడుతున్న నేతల్లో కొత్త రిజర్వేషన్లు ఎలా ఉంటాయోననే ఆసక్తి నెలకొంది. రొటేషన్ పద్ధతిలో రిజర్వే షన్లు మారనుండడంతో తమఆలోచన సరళిని మార్చుకుంటున్నారు. రిజర్వేషన్ల కేటాయింపుల్లో తొలుత ఎస్టీలకు రిజర్వు స్థానాలు కేటాయిస్తారు. ఎస్టీత రువాత స్థానంలో ఎస్సీ అనంతరం బీసీకి రిజర్వేషన్లు కేటాయిస్తారు. ఈ లెక్కన జడ్పీటీసీ ఎంపీటీసీతో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల రిజర్వేషన్లలో మార్పులు ఉండనున్నాయి.

మొదలైన కసరత్తు...

జడ్‌పీటీసీ, ఎంపీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో ఇప్పటికే కసరత్తు మొదలైంది. ఈ స్థానాల ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ముసాయిదా జాబితాల ప్రచురణ జనవరి 15వ తేదీతో ముగిసింది. ప్రస్తుతం ఓటరు జాబితాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఎన్నికల నిర్వహణకు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల నియామకం కూడా పూర్తయింది. సిబ్బందికి శిక్షణ తరగతులు కూడా పూర్తయ్యాయి. ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు బిజీగా ఉన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు ఎప్పుడైన నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉంది.

జిల్లాలో 306 పంచాయతీలకు ఎన్నికలు...

జిల్లాలోని 306 పంచాయతీలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. గతంలో 311 గ్రామ పంచాయతీలు ఉండగా హాజీపూర్ మండలంలోని వేంపల్లి, కొత్తపల్లి, పోచంపాడు, ముల్కల్ల, నర్సింగాపూర్, చందనాపూర్, గుడిపేట, నంనూర్ గ్రామాలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం. అలాగే జైపూర్ మండలంలోని గోపాల్‌పూర్, కాసిపేట మండలంలోని వరిపేట, జన్నారం మండలంలోని చర్లపల్లి, మొర్రిగూడ, గ్రామాలను..

(తరువాయి 7లో)

గతంలో రెండు నెలలు ముందుగానే...

ప్రాదేశిక ఎన్నికల పాలకవర్గాల గడువు గత ఏడాది జూలై 4వ తేదీతో ముగిసింది. నిజానికి పాలకవర్గాల గడువు ముగియగానే గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వాయిదా వేస్తూ వస్తోంది. ఇదిలా ఉండగా గత ప్రభుత్వం అంతకు ముందు 2019లో అప్పటి పాలకవర్గాల గడువు ఐదేళ్లు ముగియకముందే, రెండు నెలల ముందుగానే అంటే మే 15న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసింది. దీంతో అప్పుడు ఎన్నికైన కొత్తపాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడానికి రెండునెలలు వేచి ఉండాల్సి వచ్చింది. 2019లో కొలువుదీరిన పాలకవర్గాల ఐదేళ్ల గడువు 2024 జూలైలో ముగిసిన వెంటనే ఎన్నికలు జరుగకపోవడంతో అప్పటి నుంచి జిల్లా పరిషత్‌లు, ఎంపీటీసీల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది.

నిబంధనలకు అనుగుణంగా మెడికల్ షాపులు నడపాలి

- కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్



నూతనంగా ఎన్నికైన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో మెడికల్ షాపులు నిర్వహించాలని నూతనంగా ఎన్నికైన కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోటూరి చంద్రశేఖర్, అన్నారు. జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మోటూరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా రాజేంద్రప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కెమిస్ట్ డ్రగ్గిస్ట్ దుకాణాలను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఏమైనా సమస్యలుంటే అసోసియేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే పట్టణాధ్యక్షుడిగా తొగారు సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా మోటూరి అశోక్, కోశాధికారిగా చంద్రశేఖర్, గౌరవాధ్యక్షుడిగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పోచమ్మ విగ్రహ పునః ప్రతిష్ఠాపన ఉత్సవాలు



బోనాలతో చేరుకున్న భక్తులు

కోటపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జనగామ గ్రామంలో ఆదివారం మధున పోచమ్మ పునః ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అమ్మవారి పాత దేవాలయం శిథిలం కాగా కొత్తగా నిర్మించిన దేవాలయంలో అమ్మవారిని పునః ప్రతిష్ఠాపన చేశారు. ఉదయం నుంచే భక్తుల కోలాహలం నెలకొనగా దర్వాజ పూజ, కళశ గణపతి పూజతో పాటు ప్రతిష్ఠాపన ఉత్సవాలను క్రతువుగా నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేయగా మహిళలు బోనాలు సమర్పించారు. జనగామతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన వేలాది మంది మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించగా డప్పువాయిద్యాలతో హిజ్రాలు సందడి చేశారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారి గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన భక్తులను మాజీ సర్పంచు, ఆలయ కమిటీ సభ్యులు గట్టు లక్ష్మణ్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతి, గ్రామస్థులు శాలువాలతో సత్కరించారు.

'ఓట్లపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సమర్థనీయం'

మందమర్రిటౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : దేశ వ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుందని, తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు సమర్థనీయమని, దీనికి సంబంధించి అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌పై ఉందని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఓట్ల చోరీపై రాహుల్‌గాంధీ లేవనెత్తిన అంశాలను ఆదివారం మందమర్రిలో మంత్రిని విలేకరులు అడగగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఒక కుటుంబంలో 8 ఓట్లు నమోదు కావడం ఏమిటని ఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ యంత్రాలపై అనుమానా లున్నాయన్నారు. ఈ విషయాన్ని పదే పదే పార్టీలు ప్రస్తావిస్తున్నాయన్నా రు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ దీనిపై పవర్ ప్రజంటేషన్ ఇచ్చార న్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

హాజీపూర్/దండేపల్లి/మందమర్రి రూరల్/భీమారం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రైతులం దరూ ఈనెల 13లోపు రైతు బీమాకు దర ఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి క్రిష్ణ, దండేపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి అంజిత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ భూమి కలిగి ఉండి 18ఏళ్ల నుంచి 50ఏళ్ల వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. మండ లంలోని ఆయా గ్రామాల క్లస్టర్ పరిధిలో ఈ దరఖాస్తులు స్వీకరించ బడుతాయన్నారు. దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసుపుస్తకంతో పాటు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు విధిగా తీసుకరావాలని కోరారు. ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తులు స్వీకరించ బడుతాయని తెలిపారు.

రెడ్డి కులస్థులు సంఘటితం కావాలి

- మన సంప్రదాయ సంస్కృతులను భవిష్యత్ తరాలకు అందించాలి
- రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర రెడ్డి జాగృతి అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి

చెన్నూరు, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): రెడ్డి కులస్థులందరం సంఘ టితం కావాలని, అందరం కలిసి కట్టుగా ఉండి డిమాండ్లను సాధిం చుకోవాలని రాష్ట్ర రెడ్డి జాగృతి అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం కిష్టంపేటలోని బీఎంఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనా నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తీర ప్రాంత గ్రామాలకు చెందిన రెడ్డి కులస్థులు కొందరు అప్పట్లో బీసీ సర్టిఫికెట్ పొంది తాము గాండ్ల రెడ్డిగా చెప్పుకున్నారన్నారు. ఆ స్వార్థపు ఆలోచనలు ఇక వద్దని, రెడ్డిగానే పుట్టాం రెడ్డిగానే పెరిగాం రెడ్డిగానే చచ్చిపోదామని రెడ్డి కుల స్థులు ఆత్మాభిమానాన్ని కించపరిచే చర్యలు ఎవరు చేయవద్దని పిలుపునిచ్చారు.

మన కులానికి సంబంధించి మన రాష్ట్రంలో 40 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు ఉన్నారని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రెడ్డి కమిషన్ ఏర్పాటు చేసుకుని సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. రెడ్డి కులస్థుల సంక్షేమానికి మన మంతా సంఘటితం కావాలని, ఇందుకోసం మన కులస్థుల్లోని బీద వారికి చేయూతనం దించేందుకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బీద కుటుంబాల పిల్లలకు సహాయం అందించాలన్నారు. ఈ భావాలను మన భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన కోరా రు. ఈ పవిత్రమైన చెన్నూరు గడ్డ నుంచే రెడ్డి ఆత్మీయ సమ్మేళనం ప్రారం భమైందని, ఇది రాష్ట్ర, దేశ వ్యాప్తంగా విస్తరించాలని, ఇందుకు రెడ్డిలు సం ఘటితంగా ఏకమై ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయనను రెడ్డి సంఘం నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి శ్రీధర్‌రెడ్డి, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంతోషం గోపాల్‌రెడ్డి, నాయకులు పోటు రాంరెడ్డి, గొడిసెల బాపురెడ్డి, చల్ల రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, మాజీ సర్పంచులు ముల్కల్ల ఉమ, ముల్కల్ల మాధవి పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న వారు

రాజీనామాలు చేయాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్ర జ్యోతి) : బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకుంటున్న బీజేపీకి చెందిన 8మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు రాజీనామా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనేక ఏళ్లుగా రిజర్వేషన్‌లు అమ లు చేయాలని బీసీలు అనేక పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. బీసీలకు చట్ట ప్రకారం దక్కా ల్సిన హక్కులు, రిజర్వేషన్‌లు అమలు కాక పోవడంతో అన్యాయానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గజెల్లి వెంకటయ్య, కనుకుంట్ల మల్లయ్య, సీఐటీయూ కార్యదర్శి రంజిత్ కుమార్, రాములు, రాజు, ప్రేమ్ కుమార్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజేశ్వరి, రత్నవేణి, రాజేశం, రాంచందర్, వెంకన్న, నిర్మల, లచ్చన్న, చందర్, రాజేందర్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

జన్నారం, ఆగస్టు10 (ఆంధ్రజ్యోతి): పూర్ణ చందర్‌రావు పౌండేషన్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ గ్రామానికి చెందిన గవ్వల మల్లేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముడుగు ప్రవీణ్‌కుమార్ ఆదివారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావుల శంకర్, గంగన్న యాదవ్ పాల్గొన్నారు.

వారసంత.. సమస్యల చింత

- కనీస సౌకర్యాలు లేక అవస్థలు
- ఇబ్బందుల్లో వ్యాపారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు

6

ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానిస్తున్న ముదిరాజ్ కులస్తులు

లక్షెట్టిపేట, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ముదిరాజ్ సంఘం పట్టణ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చీకటి తిరుపతి, ప్రధాన కార్యదర్శులుగా కంకనాల రాజు, గడ్డం కొమురయ్య, ఉపాధ్యక్షులు గా శిరవేణి శంకర్, బూతగడ్డ చంద్రయ్య, క్యాషియర్‌గా తాండబోయిన దేవేంద్రవిజే యుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాండబోయిన అర్జున్, కంకణాల రాజేశ్వర్‌లను ఎన్నుకున్నారు. వీరికి సలహాదారుగా చీకటి కొమురయ్యను నియమించుకున్నారు. ఈకమిటీ నియామకం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో తాండ బోయిన తిరుమలేష్, ఐతరవేణి లచ్చన్న, పిట్టల రాఖేష్, కంకణాల శ్రీనివాస్, ఇప్పల తిరుపతి, ఐతరవేణి మల్లేష్, సాయి, మల్లికార్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం

- జైపూర్ ప్లాంటు విస్తరణకు సీఎంతో శంకుస్థాపన
- ఐదు వేల మందికి ఉద్యోగాలు
- నియోజకవర్గానికి బీఆర్ఎస్ చేసిందేమి లేదు



మంత్రికి రాఖీలు కడుతున్న మహిళలు

మందమర్రిటౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, కుంభకో ణాలు తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెం కటస్వామి పేర్కొన్నారు. ఐదేళ్లు పార్లమెంట్ సభ్యుడిగా, ఐదేళ్లు ప్రభుత్వ విప్‌గా పనిచేసిన బాల్క సుమన్ నియోజకవర్గంలో ఏ విధంగా వ్యవహరించాడో ప్రజలందరికీ తెలుసన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని జైపూర్ పవర్ ప్లాంట్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు మరికొన్ని రోజుల్లో శంకుస్థాపన చేయనున్నామని, దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దీంతో 5 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణిని కోరగా 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే రానున్నాయ న్నారు. శంకుస్థాపనకు సీఎం హాజరవుతారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో భూ దందా, ఇసుక దందా అక్రమాలు జరిగాయని, తాను గెలిచిన తర్వాత వీటన్నింటికీ ముగింపు పలికానని తెలిపారు. నియోజకవర్గంలోని కోట పల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్లు మంజూ రు చేశామని, త్వరలోనే టెండర్లు పిలిచి పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తాను విద్య, వైద్యానికి పె ద్దపీట వేస్తున్నానని తెలిపారు. తనను విమర్శించే అర్హత ఎవరికి లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చెన్నూరు ఎమ్మెల్యే కేసీఆర్ చిన్న కొడు కునని చెప్పుకుని రైల్వే బ్రిడ్జి పనులు, ఇతర పనులు ఎందుకు చేయ లేదన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లు ఇతర పనులను కమీషన్‌ల కోసమే చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలో భవిష్యత్‌లో తాగునీటి సమస్య లేకుండా వంద కోట్లతో అమృత్ 2.0 పథకం కింద పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి అవసరాలను తీరుస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రికి రాఖీలు కట్టిన మహిళలు

రాష్ట్ర గనుల, కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామికి ఆదివారం మహిళలు రాఖీలు కట్టారు. మంత్రి క్యాంపు కార్యాలయానికి రాగానే మహిళలు వచ్చి రాఖీలు కట్టి ఆశీర్వదించారు. అన్నాచెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల అనుబం ధానికి ప్రతీక రాఖీ పండగ అని తెలిపారు.

వారసంత..సమస్యల చింత

- కనీస సౌకర్యాలు లేక అవస్థలు
- ఇబ్బందుల్లో వ్యాపారులు, ప్రజలు
- పట్టించుకోని అధికారులు

చింతలమానేపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గ్రామీణ ప్రజలు వివిధ అవసరాల కోసం నిత్యావసరాలు, కూరగాయలు ఇతర వస్తువుల కొనుగోళ్ల వంటివి వారసంతలపై ఆధారపడుతుంటారు. ప్రధానంగా పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో మండలంలోని ప్రతీ వారం నిర్వహించే వార సంతలో కనీస సౌకర్యాలు లేక సంతకు వచ్చే వినియోగ దారులకు, వ్యాపారులకు మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ వారసంతల్లో భారీగా వ్యాపారాలు జరుగుతు న్నాయి. ఏటా లక్షల్లోనే ఆదాయం వస్తుంది. ఈ ఏడాది కూడా అంతకు మించి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ప్రతీ సంవత్సరం లక్షల ఆదాయం వస్తున్నా, సంబంధిత అధికారులు ఈ సంతలో ఎలాంటి వసతులు కల్పించపోవడం పట్ల జిల్లా ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వారసంతల్లో కనీససౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

● మండల కేంద్రాల్లో..

జిల్లా వ్యాప్తంగా 15 మండల కేంద్రాల్లో వారసంతలు కొనసాగుతున్నాయి. పలు మేజర్ పంచాయతీల్లోనూ వారసంతలు కొనసాగిస్తున్నారు. సంత నిర్వహణకు పంచాయతీలకు రూ. లక్షల్లో ఆదాయం సమకూరుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రముఖ పాత్ర పోషించే సంత నిర్వహణకు స్థలాలు లేక రోడ్లపైనే క్రయ విక్రయాలు జరుపుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడి పలు సంత స్థలాలు ఆక్రమణలకు గురయ్యా యి.



రవీంద్రనగర్‌లో కూరగాయలు విక్రయిస్తున్న వ్యాపారులు

మరి కొన్ని చోట్ల రోడ్లపై సంతలు నిర్వహిస్తున్నా రు. దీంతో వారసంత రోజు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

● ఆదాయం ఇలా..

పంచాయతీ అధికారులు సంతకు వేలం పాట ఉన్నట్లు ముందుగానే ప్రజలకు తెలియజేసి ఏడాదికొక సారి వేలంపాట నిర్వహిస్తారు. ఏటా పన్నులు, పన్నేతర ఆదాయం ద్వారా జిల్లాలో రూ.ఐదుకోట్లకు పైగా ఆదాయం వస్తున్నది. కౌటాలవారసంతకు రూ.4.20 లక్షలు, చింతలమానేపల్లి మండలంలోని రవీంద్రనగర్ వార సంతకు రూ.3.48లక్షలు, చింతలమానేపల్లి మండల కేంద్రంలో నిర్వహించే వారసంతకు రూ.లక్ష, బెజ్జూర్ వారసంతకు రూ.2.20లక్షల ఆదాయం సమకూరుతోంది. కెరమెరి వారసంతకు రూ.1.9లక్షలు, వాంకిడి వారసంతకు రూ. 2.4 లక్షలు, దహెగాం వారసంతకు రూ.3లక్షలు, జైనూరు వారసంతకు రూ.3లక్షలు, కాగజ్‌నగర్ నిర్వహించే వారసం త కు రూ.3.5లక్షలు ఆదాయం వస్తున్నది. కొన్ని సంతల నిర్వహణ గడువు ముగిసినా వివిధ కారణాలతో ఇప్పటివరకు వేలం నిర్వహించలేదు.

ట్రాఫిక్ సమస్య..

వారసంత రోజున ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూరగాయలు, నిత్యావసరాల కొనుగోలుకు ఆటోలు, జీపులు, ఇతర వాహనాల్లో వస్తుంటారు. ఈ వాహనాలకు ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం కేటాయిం చక పోవడంతో వాహనాలను రోడ్డుపైనే నిలపడం వల్ల ట్రాఫిక్‌సమస్య ఏర్పడుతుంది. దీనికి తోడు ఆయా మండల వ్యా పారులతో పాటు, కాగజ్‌నగర్, కౌటాల, సిర్పూర్(టి), బెల్లంపల్లి, తదితర మండ లాలు, పట్టణప్రాంతాల వ్యాపారులు సరకులను వాహనాల్లో తీసు కొస్తారు. వ్యాపారుల వాహనాలకు రక్షణలేక పోవడంతో ఆ వాహనాన్నింటినీ సంతలోనే పార్కింగ్ చేస్తున్నారు. వ్యాపారాలు చేసుకోవడానికి ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేయకపోవడంతో ఎండలోనే వ్యాపారాలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇకనైనా సంబంధిత అధి కారులు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలి..

- కేదారి, వినియోగదారుడు



వారసంతల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. మండలాల్లో నిర్వహించే వారసంతలో కనీస సౌకర్యా లు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది.

పార్కింగ్ స్థలం కేటాయించాలి..

- తిరుపతి, ఆటో డ్రైవర్



వారసంతకు వచ్చే వాహనాలు పెట్టుకునేందుకు స్థలం కేటాయించాలి. పార్కింగ్ స్థలం లేక పోవడంతో వాహనాలు అన్ని రోడ్డుపైనే నిలపడంవల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మరో ఇద్దరికి గాయాలు

నస్పూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయల్ ఫంక్షన్ హాల్ చౌరస్తా రైస్ మిల్లు రోడ్డులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో వరంగల్ రూరల్ జిల్లాలోని దుగ్గొండ మండలం, తొగర్రాయి గ్రామానికి చెందిన చిలువేరు సాగర్ (23) అనే యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలకు గురయ్యారు. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం... ముగ్గురు యువకులు మోటర్ సైకిల్‌పై రైస్ మిల్ రోడ్డు నుంచి రాయల్ చౌరస్తా వైపు వేగంగా వచ్చి అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న కుండీకి ఢీకొట్టారు. చిలువేరు సాగర్ కుండీపై పడగా తలపగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు యువకులు ఆకుల రాకేష్ (గ్రామం కుశ్నపల్లి నెన్నెల మండలం), విష్ణువర్ధన్ (నిజామాబాద్)లు తీవ్ర గాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడి చికిత్స అనంతరం వీరికి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న ఎస్సై ఉపేందర్ రావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ముగ్గురు యువకులు డిఫెన్స్ ఆకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

మాతా శిశు సంరక్షణ కేంద్రంలో నవ జాత శిశువు మృతి





రోదిస్తున్న శిశువు తల్లి ప్రేమలత, మృతి చెందిన శిశువు

▸▸ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ

జగిత్యాల అర్బన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఆదివారం తెల్లవారుజామున నవ జాత శిశువు మృతిచెందింది. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మహరాజు ప్రేమలత పురిటి నొప్పులతో గురువారం జగిత్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి వచ్చింది. శుక్రవారం మగ బిడ్డకు జన్మనిచ్చింది. శనివారం నుంచి బాబు సరిగా పాలు తాగడం లేదని విధులు నిర్వహిస్తున్న నర్సుల వద్దకు వెళ్లి తెలిపినప్పటికీ వారు నిర్లక్ష్యం వహించడంతో శిశువు అపస్మార క స్థితిలోకి వెళ్లి మృతి చెందినట్లు బంధువులు ఆరోపించారు. వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి ఉంటే తన బిడ్డ దక్కేవాడని తల్లి ప్రేమలత రోదిస్తూ తెలిపింది. విధుల్లో నిర్లక్ష్యం వహించిన నర్సులపై చర్య తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా శిశువుకు పాలు పట్టించిన తర్వాత భుజంపై వేసుకోకుండా నిద్రపుచ్చడం వల్లనే శిశువు మృతి చెందినట్లు విధుల్లో ఉన్న నర్సులు తెలిపారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం..

నవజాత శిశువు మృతి సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని మాతా శిశు సంరక్షణ కేంద్రం సూపరింటెండెంట్ జి. కృష్ణమూర్తి తెలిపారు. శిశువు ఆరోగ్య పరిస్థితిపై అతడి బంధువులు వచ్చి చెప్పినప్పటికీ విధుల్లో ఉన్న వైద్యుడికి సమాచారం అందించకుండా నిర్లక్ష్యం వహించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఆయన తెలిపారు.

బీమాతో అన్నదాతకు ధీమా

▸▸ 13లోగా దరఖాస్తుకు అవకాశం ▸▸ మార్గదర్శకాలు విడుదల



వాంకిడి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతల కుటుంబాలకు రైతు బీమా పథకం చేదోడుగా నిలుస్తోంది. పెద్ద దిక్కు అకస్మాత్తుగా ఎదైనా కారణంతో చనిపోతే ఆ కుటుంబమంతా రోడ్డన పడుతుంది. ఏమీ చేయలేని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుంది. ఇలాంటి వారికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేస్తుంది. రూ. 5 లక్షల చొప్పున అందిస్తూ ఆసరగా నిలుస్తుంది. 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 మధ్యలో పుట్టి 18-59 మధ్య వయస్సున్న పట్టాదారులు మాత్రమే ఇందుకు అర్హులు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ఇందులో కొత్తగా చేరేందుకు అవకాశం కల్పించింది. రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరణలను ప్రారంభించిన వ్యవసాయ అధికారులు ఆగస్టు 13 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 14 నుంచి బీమా పతకాన్ని రెన్యూవల్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. కొత్తగా పట్టా పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తు ఫామ్‌తో పట్టాదారు పాస్ పుస్తకం, పట్టాదారు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డుతో వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తులు అందించాల్సి ఉంటుంది. రైతు కుటుంబాల్లో పెద్ద దిక్కుగా ఉండి అకాల మరణం సంభవించిన ప్పుడు వారి కుటుంబాలు రోడ్డన పడకుండా ఉండేందుకు వారికి చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం బీమా పథకాన్ని అమలు చేస్తోంది. 2018 ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. నామినీకి రూ. 5 లక్షల బీమా వర్తించేలా నిర్ణయించారు. రైతు చనిపోయినప్పుడు వ్యవసాయ అధికారులు వివరాలు సేకరించి నామినీ ఖాతాల్లో పరిహారం జమయ్యేలా చేస్తున్నారు. తొలి రెండు సంవత్సరాలు ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్వీకరించారు. 2020 నుంచి ప్రతి వానాకాలంలో ఒక సారి మాత్రమే అర్హుల నుంచి సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా తాజాగా దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. పథకంలో చేరిన రైతు పేరట ప్రభుత్వం ఎల్‌ఐసీకి రూ. 3,457 ప్రీమియం చెల్లిస్తుంది.

నిబంధనలు ఇలా..

లబ్ధిదారుడి వయస్సు పక్కాగా తెలుసుకునేందుకు ఆధార్‌కార్డు ప్రమాణికం చేశారు. ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలోనిది మాత్రమే బీమాకు అవకాశం ఉంటుంది. స్వయంగా బీమా ఫారాన్ని వివరాలతో నింపి సంతకం చేయాలి. పట్టాపాసు పుస్తకం లేదా తహసీల్ కార్యాలయం కాపీ, ఆధార్ కార్డు, నామినీ ఆధార్, ఖాతా వివరాలను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలి. అధికారులు ఆయా వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. క్లస్టర్ కార్యాలయాల్లో ఏఈవోలు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కొత్తగా పట్టాపుస్తకం పొందిన వారే దరఖాస్తు చేసుకోవచ్చు. 59 ఏళ్లు నిండిన వారి పేర్లను జాబితనుంచి తొలగిస్తారు. దరఖాస్తుల స్వీకరణ గడువు సమీపిస్తున్నందుకు రైతులు ముందుకు రాకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సి వస్తుంది.

సద్వినియోగం చేసుకోవాలి..



రైతు బీమా పథకంలో చేరడానికి అవకాశం వచ్చింది. వ్యవసాయశాఖ నుంచి దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. ఆగస్టు 13 వరకు మాత్రమే గడువు ఉంది. సకాలంలో దరఖాస్తులు చేసుకోకపోతే మళ్లీ ఏడాది వరకు వేచి ఉండాల్సి వస్తుంది. రైతులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- మిలింద్‌కుమార్, ఆసిఫాబాద్ ఏడీఏ

ప్రియుడి వేధింపులతో యువతి ఆత్మహత్య

మంచిర్యాలలో విషాదం



అనూష(ఫైల్)

మంచిర్యాల క్రైం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం భగవంతంవాడకు చెందిన నులిగొండ అనూష (23)(సోని) అనే యువతి తాను ప్రేమించిన యువకుడితో పాటు వారి కుటుంబ సభ్యుల వేధింపులకు భయభ్రాంతులకు గురై ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అనూష మంచిర్యాలలో డిగ్రీ చదువుకునే రోజుల్లో అదే కళాశాలలో డిగ్రీ చదువుతున్న కుందారం గ్రామానికి చెందిన రంగుల శ్రీకాంత్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. నాలుగేళ్లుగా ఇద్దరూ ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో అనూష శ్రీకాంత్‌తో పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చింది. అయితే ఇద్దరి కులాలు వేరు కావడంతో పెళ్లికి ఇంట్లో వారు ఒప్పుకోవడం లేదంటూ శ్రీకాంత్ అనూషతో చెప్పాడు. మళ్లీ కొద్ది రోజుల క్రితం అనూషకు ఫోన్ చేసిన శ్రీకాంత్ కట్నకానుకలు ఇస్తే తన ఇంట్లో వారు పెళ్లికి ఒప్పుకుంటారంటూ చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్‌తో పాటు తల్లి రాజేశ్వరి, తండ్రి కిష్టయ్య, సోదరుడు రమేశ్ అనూషతో మాట్లాడి డబ్బులు ఇస్తేనే వివాహం జరుగుతుందని, అలా కాకుండా వేరొకరిని పెళ్లి చేసుకుంటే, తమ వద్ద ఉన్న ఫొటోలు బయటపెడతామంటూ ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో అనూష మనస్తాపానికి గురై ఆదివారం ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అనూష మృతికి కారకులైన శ్రీకాంత్, రాజేశ్వరి, కిష్టయ్య, రమేశ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆమె సోదరుడు సాయిక్రిష్ణ మంచిర్యాల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

బంగారం స్వాధీనం

వివరాలు వెల్లడించిన ఏసీపీ రవికుమార్



మాట్లాడుతున్న ఏసీపీ రవికుమార్

రామకృష్ణాపూర్, ఆగస్టు10 (ఆంధ్రజ్యోతి): గద్దెరాగడి పద్మావతికాలనీలో శనివారం జరిగిన చోరీ కేసును పోలీసులు 24 గంటల వ్యవధిలోనే ఛేదించారు. నిందితుడిని అరెస్టు చేసి బంగారాన్ని రామకృష్ణపూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కేసుకు సంబంధించిన విషాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. రామగుండం సీపీ అంబర్‌కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేశారు. గద్దెరాగడి ప్రాంతంలోని అన్ని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. అనంతరం గద్దెరాగడి ప్రాంతంలో తనిఖీలు చేపడుతుండగా అనుమానంగా కనిపించిన జాడి సురేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. చోరీ చేసిన బంగారం విక్ర యించేందుకు వెళ్తున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడి నుంచి 13 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు.. కేసు ఛేదనలో ముఖ్య పాత్ర పోషించిన సీసీఎస్ ఎస్ఐ మధుసూదన్, లలిత, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్‌ను ఉన్నతాధికారులు అభినందించారు. కానిస్టేబుళ్లు జంగు, రాము, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్, రాకేశ్, మహేశ్, సతీష్, శ్రీనివాస్‌లకు ఏసీపీ రివార్డు అందజేశారు. నిందితుడి కోర్టులో హాజరుపరిచినట్లు ఏసీపీ తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకులపై దాడి

కన్నెపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జజ్జరవెల్లి గ్రామంలో శనివారం రాత్రి బీఆర్‌ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు దాడికి పాల్పడ్డారు. బీఆర్‌ఎస్ నాయకుడు లింగంపల్లి కుమార్ ఇంట్లోకి ఆదివారం రాత్రి కొంత మంది కాంగ్రెస్ నాయకులు చొరబడి కుమార్‌తో పాటు అతని కుటుంబీకులపై దాడి చేశారు. ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. అడ్డు వచ్చిన యువకుడిని సైతం తీవ్రంగా కొట్టారు. దీంతో స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా తీవ్రంగా గాయపడ్డ కుమార్‌ను మంచిర్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న కుమార్‌ను బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు. కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించాలని రామగుండం సీపికి వినతి చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెంద వద్దని, పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.



కుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య



సింగరేణిలో నూతన గనులే లక్ష్యం

మందమర్రిటౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో నూతన గనులే ఏకైక లక్ష్యంగా తమ అధినేత రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్‌ప్రసాద్ కృషి చేస్తున్నారని ఐఎన్‌టీయూసీ నాయకులు సాంబయ్య, ఆర్లకొండ ఆంజనేయులు అన్నారు. స్థానికంగా ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తుందో చెప్పాలన్నారు. ఇటీవల ఆయా డిమాండ్ల సాధన కోసం అధికారులకు వినతిపత్రాలు సమర్పించామని పేర్కొన్నారు. ప్రధానంగా సింగరేణిలో కార్మికులకు ప్రతి నెల ఇనకంటాక్స్‌పైన వేలాది రూపాయలు నష్టపోతున్నారని తెలిపారు. పెర్క్స్‌పై ఇనకంటాక్స్ యాజమాన్యమే చెల్లించాలన్నారు. 2024-25 లాభాలా ఇప్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి సింగరేణి కార్మికుల సంబంధించిన ప్రధాన డిమాండ్లను తెలుపడంజరిగిందన్నారు. త్వరలోనే లాభాల వాటా ప్రకటించే విధంగా బి.జనక్ ప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. కొత్త గనులతోనే బావి తరాలకు ఉపాధి అవకాశాలు అధిక శాతమని తెలిపారు. అదే విధంగా యూనియన్ నాయకులు కార్యకర్తలు, ఎప్పకప్పుడు కార్మికుల సమస్యలే సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. సింగరేణిలో రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ గెలుపే లక్ష్యంగా ఇప్పటి నుంచి కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి స్టీరింగ్ కమిటీ

● హెచ్ఎంఎస్, తెలంగాణ జాగృతి అంగీకారం ● కల్వకుంట్ల కవిత ఇంట్లో సమావేశం ● పాల్గొన్న ముఖ్య నాయకులు

శ్రీరాంపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): అటు ప్రజా సమస్యలు, ఇటు కార్మిక సమస్యల పరిష్కారానికి హెచ్ఎంఎస్, తెలంగాణ జాగృతి ఒక్కటయ్యాయి. స్టీరింగ్ కమిటీ ద్వారా పోరాటం కొనసాగించేందుకు సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ జాగృతి సంస్థ, హెచ్ఎంఎస్ సంయుక్తంగా పలు సమస్యలపై పోరాడేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా ఆది వారం హైదరాబాద్‌లో సమావేశమై ఒక అంగీకారానికి వచ్చారు. ము ఖ్యంగా ఇందులో సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కులు, పెర్క్స్‌పై ఆదాయపన్ను మినహాయింపు, పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహణ, ఎస్‌టీపీపీకి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు, భూ నిర్వాసితులకు పర్మనెంట్ ఉద్యోగాలు, ఇతర సమ స్యలపై కలిసికట్టుగా పనిచేయనున్నారు. సింగరేణికి సంబంధించినవే కాకుండా రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి సైతం ఉద్యమించనున్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలు హెచ్ఎంఎస్ యూనియన్‌లో పనిచేస్తారు. అలాగే హెచ్ఎంఎస్ యూనియన్ కార్యక ర్తలు తెలంగాణ జాగృతి సంస్థను బలోపేతం చేసి భవిష్యత్తులో పోరాటాలు చేయడానికి సిద్ధం కానున్నారు. ఆయా కార్యక్రమాల నిర్వహణకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఇరు సంస్థల నుంచి ముగ్గురు చొప్పున ఉన్నారు.

కవిత నివాసంలో..

హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్వగృహంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధా న కార్యదర్శి ఎండీ. రియాజ్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, తదితరులు సమావేశమయ్యారు. కలిసి పోరాటం చేసేందుకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో హెచ్ఎంఎస్ పక్షాన రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, పత్యం రాజబాబు, శాంతి స్వరూప్, తెలంగాణ జాగృతి నుంచి వెంకటేష్, నవీన్ నేత, రత్నాకర్ రెడ్డిలు నియమితులయ్యారు. సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ. రియాజ్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, 11 ఏరియాలకు చెందిన ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఏరియా కమిటీల ముఖ్య నాయకులు, ఎస్‌టీపీపీ నాయకులు విక్రమ్, ప్రదీప్‌రెడ్డి, తెలంగాణ జాగృతి కార్యకర్తలు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో సమావేశమైన హెచ్ఎంఎస్, జాగృతి నాయకులు

బహిరంగ సభను జయప్రదం చేయాలి

శ్రీరాంపూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): బొగ్గు పరిశ్రమల రక్షణ, కార్మికుల హక్కులను కాపాడేందుకు ఈ నెల 11న సీసీసీ కార్నర్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి పేర్కొన్నారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ సాధించిన లాభాల నుంచి 40 శాతం కార్మికులకు పంపిణీ చేయాలని, నూతన బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. జూలై 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 17వ తేదీ వరకు నిర్వహించే ప్రజా ఆందోళనల్లో భాగంగా సభను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో శ్రీనివాస్, రాజేందర్, శ్రీకాంత్, ప్రశాంత్, అరుణ్ కుమార్, రాజేశం, శేఖర్ యాదవ్, కిరణ్ కుమార్, మహేష్, వేణు, పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని మంత్రికి వినతి

మందమర్రిరూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : పొన్నారం గ్రామంలోని దొమ్మరి వాగుపై వంతెన నిర్మించాలని కోరుతూ వెంకటాపూర్ గ్రామస్థులు వంజరి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి వినతి పత్రం అందించారు. వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెయ్యి మందికి పైగా రైతులు వాగు అవతలి వైపున 500 ఎకరాల పొలాలు సాగు చేస్తున్నారన్నారు. వర్షాకాలంలో వాగు దాటాలేకపోతున్నారన్నారు. యూరియా, వడ్ల బస్తాలు, ఇతర సామగ్రి తీసుకువెళ్లడం కష్టంగా మారుతుందన్నారు. వెంటనే వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని మంత్రిని కోరారు. అలాగే పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లోని రైతులు లేమూరు చెరువు కింద 500 ఎకరాల సాగు చేస్తున్నారని, చెరువు కాలువలు, తూములకు మరమ్మత్తులు లేక నీరందడం లేదని, వీటికి మరమ్మత్తులు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సాయికిరణ్, ప్రదీప్‌కుమార్, రాజేష్, రమేష్, రామకృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

● ఉపాధి హామీలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి ఆదివారం పులిమడుగులో వినతి పత్రం అందించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లకు పేస్కేల్ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ. 35 వేలు ఇవ్వాలని, సర్క్యూలర్ 4779ను రద్దు చేయాలని, హెల్త్‌కార్డులు, భీమా కల్పించాలని విన్నవించారు. ఫీల్డ్ అసిస్టెంట్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య, భూక్య భూమా, సత్యనారాయణ పాల్గొన్నారు.

సత్యదేవుడి ఆలయంలో పూజలు

దండేపల్లి ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన శ్రావణ మాసం పురస్కరించుకుని దండేపల్లి మండలం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులతో శ్రావణ మాస సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినంకావడంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం నుంచే వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గూడెం ఆలయానికి చేరుకొని సత్యదేవున్ని దర్శించుకొని భక్తులు శ్రావణమాస పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. వందలాది మందిపైగా భక్తులు కుటుంబ సమేతంగా శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలను నోముకొని ప్రత్యేక పూజలు చేశారు. దీంతో గూడెం ఆలయ పరిసర ప్రాంతమంత భక్తులతో శ్రావణమాసం సందడి నెలకొంది.

వృథాగా సాగునీరు..



దండేపల్లిలో రహదారిపై వృథాగా పోతున్న సాగునీరు

దండేపల్లి ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటల సాగు కోసం ఇటీవల కడెం ప్రాజెక్టు ద్వారా పంటలకు సాగునీరు విడుదల చేశారు. కానీ సాగునీరు అందించే డిస్ట్రిబ్యూటరీ కాలువలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు ఉండటంతో సాగునీరు ముందుకు వెళ్లలేక ఇలా రోడ్డు పాలవుతోంది. మండల కేంద్రంలో ఆంధ్రాకాలని సమీపంలో 28వ డిస్ట్రిబ్యూటరీ కాలువలోని సాగునీరు ప్రధాన రహదారిపై పారుతూ ఓ చెరువులా తలపిస్తోంది. నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి ప్రతి యేట సాగునీరు వృథాగా పోతున్నా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి నీరు వృథాగా పోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

ప్రతి కార్యకర్త ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి బీజేపీ కార్యకర్త తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ భావాన్ని ప్రతి ఒక్కరిలో నింపేందుకు కార్యకర్తలు ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలన్నారు. అలాగే ఆపరేషన్ సిందూర్ విజయం గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనగందుల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, రెడ్డి మల్ల అశోక్, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

గుంతల మయం.. ప్రయాణం నరకం..

● అధ్వానంగా రహదారులు... అవస్థల్లో ప్రయాణికులు

కోటపల్లి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : రోడ్డంతా గుంతలమయం కావడం, ఈ రహదారులకు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో గతుల మార్గంపై ప్రయాణించేందుకు ప్రజలు నరకయాతన పడు తున్నారు. మండలంలో సంవత్సరాల తరబడి మర మ్మతులు లేకపోవడం, బీటీరోడ్లు గుంతల మయం కావడంతో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారు. మండల కేంద్రానికి చేరుకోవాలంటే ప్రాణహిత తీర ప్రాంత గ్రామాల ప్రజలు ప్రయాస పడుతున్నారు. మండల కేంద్రం నుంచి పారుపెల్లి వరకు, పారుపెల్లి నుంచి ఏదులబంధం వరకు రహదారులు గుంతల మయంగా మారాయి. ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి చేరుకునేందుకు గంట సమయం పట్టనుండగా ఈ గుంతల రహదారిపై ప్రయాణం చేయడంతో రెట్టింపు సమయం ఆలస్యం అవుతుంది. అలాగే పారుపెల్లి నుంచి పిన్నారం, సర్వాయిపేట మీదుగా మండల కేంద్రానికి చేరాలంటే 30 నిమిషాలు సమయం పడుతుంది. కానీ దారులు బాగా లేని కారణంగా గుంతల్లో ప్రయాణించాలంటే కనీసం గంటన్నర సమయం పడుతుంది. పైగా దారులు బాగా లేకపోవడంతో కోటపల్లి-పారుపెల్లి మధ్య బస్సును రద్దు చేయడంతో ప్రయాణికులు ఆటోలు, జీపుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. కోటపల్లి-పారుపెల్లి మార్గమధ్యంలో రోడ్డంతా కంకర తేలి ఉండడం, గుంతల మయం కావడంతో ఈ మార్గంలోని 12కిలోమీటర్ల దారి పునరుద్ధరణ పనులు, కల్వర్టుల నిర్మాణాలకు గత ప్రభుత్వ హయాంలో రూ.5.60 కోట్లు మంజూరయ్యాయి. అయితే భగీరథ పైపులు అడ్డుగా ఉన్నాయనే కారణంతో పనులు చేయిస్తున్న గుత్తేదారు పనులు ప్రారంభించక పోవడంతో వ్యవస్థ అలాగే ఉండిపోయింది. పారుపెల్లి-లింగన్నపేట మధ్య రోడ్డు కాలక్రమేణా వాహనాల రద్దీ పెరగడంతో వరదలకు కంకరతో పాటు బీటీ నామారూపాల్లేకుండా కొట్టుకుపోయింది. అప్పటి నుంచి కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణం నరకాన్ని తలపిస్తుంది.



ఎసన్‌వాయి వద్ద గుంతలు పడిన రోడ్డు

● 16 గ్రామాలపై ప్రభావం...

ప్రాణహిత తీర ప్రాంత గ్రామాల నుంచి మండల కేంద్రానికి అనుసంధానం చేసే దారులు చెడిపోవడంతో సుమారు 16గ్రామాల ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోంది. చివరన ఉన్న వెంచపల్లి మొదలుకుని పాత సూపాక, కొత్త సూపాక, జనగామ, శివారంపల్లె, ఆల్గామ, రొయ్యలపల్లి, పుల్లగామ, సిర్సా, ఏదులబంధం, లింగన్నపేట, పారుపెల్లి, పిన్నారం, ఎడగట్ట, ఎసన్‌వాయి, సర్వాయిపేట గ్రామాల మధ్య రాకపోకలు గగనంగా మారాయి. మండల కేంద్రానికి కార్యాలయాల్లో వివిధ అవసరాల నిమిత్తం రావడానికి పారుపెల్లి మీదుగా రాకపోకలు సాగించాల్సి ఉన్నప్పటికీ రహదారులు చెడిపోయిన కారణంగా చెన్నూరు సమీపం మీదుగా వెళ్లాల్సి వస్తుండడంతో సమయంతో పాటు ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. ఈ రహదారుల మరమ్మతుల కోసం గతంలో పలు గ్రామాల ప్రజలు, నాయకులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నా ఫలితం మాత్రం ఇప్పటికీ శూన్యంగా మారింది. అయితే కోటపల్లి నుంచి పిన్నారం, పారుపెల్లి నుంచి ఏదులబంధం సమీపంలోని తుంతుంగ వాగు వరకు రహదారుల మరమ్మతులు, పునరుద్ధరణ కోసం గత ప్రభుత్వ హయాంలో రూ. 10.20 కోట్ల నిధులు మంజూరైనా అప్పటి అధికారుల అలసత్వం, గుత్తేదార్ల నిర్లక్ష్యంతో పనులకు మోక్షం కలుగలేదు. దీంతో రహదారి పొడవునా గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు దాపురించాయి.

మరో వైపు ప్రస్తుతం ఈ రహదారుల మరమ్మతులకు ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి పారుపెల్లి వరకు 12 కిలోమీటర్లమేర రహదారి నిర్మాణానికి రూ.17 కోట్లు, పారుపెల్లి నుంచి లింగన్న పేట వరకు సుమారు 8 కిలోమీటర్లమేర మరమ్మతుల కోసం రూ.14కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపారు. అయితే ఇంత వరకు ఈ నిధులు మంజూరు కాకపోవడంతో పరిస్థితి ఇలాగే ఉండి పోయింది. దీంతో గ్రామాల ప్రజలకు ప్రయాణం నరకంగా మారింది.



ఏదులబంధం వద్ద అధ్వానంగా ఉన్న రోడ్డు



పారుపెల్లి -లింగన్నపేట మధ్య రోడ్డు దుస్థితి

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు మేకల దాసు, రేగుంట చంద్రశేఖర్, రామడుగు లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సభల పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దొంగ ఓట్ల రాజకీయ చేస్తుందన్నారు. ఒక వ్యక్తి 4 నుంచి 16 ఓట్లు కలిగి ఉండడం, ఇంటి నెంబరు 0-000 అని ఉన్న పదుల సంఖ్యలో ఓట్లు ఉండం, ఒకే ఇంటి నెంబరు మీద పదుల సంఖ్యలో ఓట్లు ఉండడం ఇందుకు నిదర్శనమన్నారు. బీజేపీ అధికారంలోకి రావడానికి దొంగ ఓట్లను సృష్టించిందన్నారు. ఈ దొంగ ఓట్ల రాజకీయం కేంద్ర ఎన్నికల కమీషన్‌కనుసన్నల్లో జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలందరు భర్తరఫ్ చేయాలన్నారు. అలాగే సభల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడతారన్నారు. సభలకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నాయకులు మల్లయ్య, లింగయ్య, సమ్మయ్య, రాజేశ్వర్‌రావు, కిషన్‌రావు, రాజు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై ఉత్కంఠ..

(5వ పేజీ తరువాయి)

పంచాయతీలుగా మార్చాలనే డిమాండ్లు ఉన్నాయి. కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో ఇప్పటి వరకు ఉన్న 306 పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలు 129 ఉండగా జడ్పీటీసీ స్థానాలు 16, ఎంపీపీ స్థానాలు 16 ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్కులు, ఇతర సామగ్రి ఇప్పటికే జిల్లాకు చేరుకుంది.

బీసీ రిజర్వేషన్లపై స్పష్టత కరువు...

హై కోర్టు విధించిన గడువు సమీపిస్తుండటంతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. ఎన్నికల నిర్వహణకు ముందే వివిధ కులాలకు సంబంధించి రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నినాదం తారా స్థాయికి చేరడంతో రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. బీసీ జనాభా దమాషా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ మేరకు రేవంత్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ విషయమై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని సంబంధిత ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదానికి పంపింది. కేంద్రం నుంచి సహకారం లేక పోవడంతో పార్టీ పరంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలనే నిర్ణయానికి వచ్చింది. అదే జరిగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సి వస్తుంది. లేనిపక్షంలో బీసీల ఛీత్కారాన్ని ఎదుర్కొనక తప్పని పరిస్థితులు నెలకొంటాయి. అయితే బీసీ రిజర్వేషన్లపై స్పష్టత వస్తేగానీ, ఇతర కులస్థులకు ఎంత శాతం అమలవుతుందనేది తెలుస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

శిక్షణా తరగతులను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 23,24 తేదీల్లో మంచిర్యాలలో జరిగే రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. ఆదివారం మంచిర్యాలలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యా రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుందన్నారు. కనీసం విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం దారుణమన్నారు. వెంటనే స్కాలర్ షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, కళాశాలల్లో మధ్యాహ్న బోజనం పథకాన్ని అమలు చేయాలని, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ నెల 23,24 తేదీల్లో మంచిర్యాలలో జరిగే శిక్షణ తరగతులను నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు తిరుపతి, శ్రీకాంత్, రాజ్‌కుమార్, సికిందర్, రాజ్‌కుమార్, కార్తీక్, వంశీ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం భవన నిర్మాణ రంగ, ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి జాడి దేవరాజ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జన్మభూమినగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలన్నారు. వీటిని అమలు చేయాలని ఈ నెల 20న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నామని, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మల్లేష్, రమేష్, దేవయ్య, రాములు, సందీప్ పాల్గొన్నారు.

రాజస్థాన్‌కు చెందిన వివాహిత ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారులోని కొత్తపల్లి వద్ద వినాయక విగ్రహాల తయారీ కేంద్రంలో పనిచేస్తున్న రాజస్థాన్‌కు చెందిన వివాహిత శారద(22) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. వినాయ కుడి విగ్రహాలు తయారు చేసేందుకు కూలీగా శారద, ఆమె భర్త స్థానికంగా గదిలో ఉంటున్నారని, శనివారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని పేర్కొన్నారు.. ఆమె ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. శారద ఆత్మహత్యకు సంబంధించి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వాస్పత్రిలోని మార్చ్యూరీగదిలో భద్రపరిచారు.

నిత్యావసర సరుకులు అందజేత



నిత్యావసర సరుకులు అందిస్తున్న ఎస్ఐ

భీమిని, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురిసిన గాలివానకు మండలంలోని చిన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కోట శంకరమ్మ, శంకర్ దంపతుల ఇంటిపై రేకులు ఎగిరిపోయి నిత్యవసర సరుకులు, బియ్యం తడిసి పోయాయి. విషయం తెలుసుకున్న భీమిని ఎస్ఐ విజయ్‌కుమార్ ఆదివారం వారింటికి వెళ్లి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కొంత డబ్బులు ఆర్థిక సహాయం చేశారు. నిరుపేద కుటుంబం కావడంతో సహాయం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సభను విజయవంతం చేయాలి

మంచిర్యాలక్రైం, ఆగస్టు10 (ఆంధ్రజ్యోతి): బీసీ రాజ్యాధికార సభను విజ యవంతం చేయాలని బీసీ జేఏసీ నాయకులు ఒడ్డేపల్లి మనోహర్ అన్నారు. ఈ నెల 20న లయన్స్‌క్లబ్ 100 ఫీట్ల రోడ్డు నందు బీసీ, ఎస్సీ, ఎస్టీలతో కలిసి బీసీ రాజ్యాధికార సభను నిర్వహిస్తున్నామన్నారు. ముస్లిం మైనార్టీలను కలుపుకొని బహుజన రాజ్యాధికారం సాధించడం కోసం అందరం కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు.

సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ హరిశంకర్‌గౌడ్, జేఏసీ కోఆర్డినేటర్ సంఘం సూర్యరావు, వట్టి జానయ్య యాదవ్, సిద్దేశ్వర్‌లు పాల్గొంటారని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

మంచిర్యాలక్రైం, ఆగస్టు10 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం భవనంలో ఈనెల 13న జరిగే ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ ఏదునూరి రమేశ్ పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు ఆవిర్భావ సభకు తరలిరావాలని మా భూమి రథయాత్రకు సహకరించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, నాయకులు రామస్వామి పాల్గొన్నారు.

అయ్యప్ప ధర్మ ప్రచార సభ సమావేశం

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం మంచిర్యాలలోని నార్తిన్ హోటల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమల్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, అధ్యక్షుడు పుల్లంరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పునర్ నిర్మాణ కమిటీలో భాగంగా అధ్యక్షులుగా పుల్లం రాజు, కార్యదర్శిగా భాస్కర్, కోశాధికారిగా పోతురాజుల రమేష్‌తో పాటు 25 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అక్టోబరు 31లోగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జిల్లా కమిటీలను ఏర్పాటు చేయడానికి సమావేశంలో తీర్మాణించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా డైనింగ్ హాల్.. ఆరు బయటే విద్యార్థుల భోజనం

వర్షం కురిస్తే తప్పని తిప్పలు

దండేపల్లి ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం పనులు ఆగిపోవడంతో విద్యార్థులు ఆరుబయటే భోజనం చేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. రెండేళ్ల క్రితం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రూ. 90 లక్షల నిధులతో మన ఊరు-మన బడి పథకం ద్వారా అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్ నిర్మాణ పనులు చేపట్టారు. రెండేళ్ల నుంచి చేపడుతున్న పనులు ఇంకా అసంపూర్తిగానే మిగిలి పోయాయి. దీంతో సంబంధిత శాఖ కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో అదనపు తరగతి గది నిర్మాణ పనులు పూర్తి చేసినప్పటికి, దీనికి తోడు డైనింగ్ హాల్ భవనం గోడలు పనులు పూర్తి చేసి రేకుల వేయకపోవడంతో అది అసంపూర్తిగా మిగిలిపోయింది. దీంతో పాఠశాలోని ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాల మైదానంలో కింద కూర్చుని భోజనం చేయడం ఇబ్బందికరంగా మారింది. వర్షం కురిస్తే మరింత అవస్థలు పడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైన మన ఊరు మనబడి పథకం సంబంధించిన నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా మిగిలి ఉన్న అదనపు తరగతి గది, డైనింగ్ హాల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి త్వరగా పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

దీనిపై ఐటీడీఏ ఏఈ రాజేశ్వర్‌ను సంప్రదించగా మన ఊరు మనబడి పథకం ద్వారా చేపట్టిన నిర్మాణ పనులకు బిల్లులు రాకపోవడంతో సంబంధిత కాంట్రాక్టరు మిగిలిన పనులు చేపట్టక పోవడంతో పలు అభివృద్ధి పనులు అసంపూర్తిగానే మిగిలి పోయ్యాయన్నారు. నిధులు మంజూరు కాగానే మిగిలిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు.



ఆరుబయటే తింటున్న విద్యార్థులు



మధ్యలోనే నిలిచిపోయిన డైనింగ్‌హాల్ నిర్మాణం

విద్యుత్ అధికారుల పొలంబాట



ఆవడంలో రైతులకు సలహాలు, సూచనలిస్తున్న విద్యుత్‌శాఖ అధికారులు

నెన్నెల, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఆవడం, గంగారం గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు ఆదివారం పల్లెబాట, పొలంబాట కార్యక్రమాలు నిర్వహించారు. మోటర్లకు కెపాసిటర్లు పెట్టుకోవడం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఓల్టేజీ హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లపై ఓవర్‌లోడ్ గూర్చి అవగాహన కల్పించారు. గృహాల్లో నాన్యమైన వైరింగ్ లేక పోవడం, నాసీరకమైన పరికరాలు వాడడం, రైతులు వ్యసాయ మోటర్ల స్టార్టర్ల వద్ద భద్రతా ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపో వడం వంటి కారణాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎలాంటి రిపేర్లు ఉన్నా స్థానిక సిబ్బందికి తెలపాలని, సొంతంగా రిపేరుల చేయ వద్దన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వివరించారు. గ్రామాల్లో పర్యటించి స్థానికంగా ఉన్న విద్యుత్ సమస్యలను తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమాల్లో సబ్‌ఇంజనీర్ పవన్, లైన్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, ఏఎల్ఎం రాజయ్య పాల్గొన్నారు.

కొండెక్కిన కొబ్బరికాయ...

శ్రావణమాసంలో భక్తులపై భారం



దండేపల్లి ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం.. ఆలయాల్లో, ఇళ్లలోనూ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహింస్తుంటారు. ఈ మాసంలో నిత్యం ఆలయాలకు భక్తుల తాకిడి విపరీతంగా ఉంటుంది. ఇందులో భాగంగా భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటూ ఉం టారు. అయితే అటు కొబ్బరికాయలకు డిమాండ్ పెరగడంతో ధర అమాంతం పెరిగిపోయింది. శ్రావణ మాసానికి ముందు రూ. 25 ఉన్న కొబ్బరికాయల ధర లు ఇప్పుడు 30 నుంచి 40 రూపాయలు పలుకుతోంది.



- నాలుగు నెలలుగా అందని వేతనాలు
- మూడేళ్లుగా పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయని ఏజెన్సీలు
- విధులు బహిష్కరించి ఆందోళన చేపడుతున్న కార్మికులు
- అధికారులు విచారణ జరిపి న్యాయం చేయాలని వినతి



...ధులు బహిష్కరించి ధర్నాచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది(ఫైల్)

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అవస్థలు

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): పొరుగు సేవల ఉద్యోగులను నియామకం చేసే అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ సంస్థలు అవకతవకలకు పాల్పడుతున్నాయి. పొరుగు సేవల ఏజెన్సీలు కార్మికులు, సిబ్బంది పీఎఫ్, ఈఎస్ఐ డబ్బుల కోట్లాది రూపాయల స్వాహా పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని చెబుతున్నారు. దీంతో పాటు వేతనాలు ఎప్పుడు వస్తాయో కూడా తెలియని పరిస్థితి. జిల్లా వ్యాప్తంగా పలు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల్లో చేతివాటం రోజు రోజుకు ఎక్కువవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో కోట్లాది రూపాయల పీఎఫ్, ఈఎస్ఐ స్కాం జరుగుతోంది. దీంతో కార్మి కులకు భద్రత కరువవుతోందని చెబుతున్నారు.

● జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రుల్లో..

జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రుల్లో పారిశుధ్యం, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, తదితర సిబ్బంది ఔట్ సోర్సింగ్ కింద పని చేస్తున్నారు. మూడెళ్లగా పని చేస్తున్న కార్మికులకు నెలల తరబడి జీతాలు అందడం లేదు. దీంతో గత కొద్ది నెలల కిందటి నుంచి ఆందో ళనలు చేస్తున్నప్పటికీ మార్పు లేదు. నెలల తరబడి జీతాలు చెల్లించకుండా ఏజెన్సీ నిర్వహకులు తప్పించుకొని తిరుగుతున్నారని, వీరికి శాఖల ఉన్నతాధికారుల సహకారం ఉందని ఆరోపణలు న్నాయి. దీంతో వీరి పరిస్థితి దయనీయంగా మారి పూట గడవని పరిస్థితి ఉంది. ప్రభుత్వం నుంచి నిధులు రాకున్నా ఏజెన్సీలే సొంతంగా జీతాలు చెల్లించాల్సి ఉంటుందని, నిధులు వచ్చాక సరి చూసుకోవాలనే నిబంధనలున్నాయని కార్మిక సంఘం నాయకులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి, బెజ్జూరు, మెడికల్ కాలేజీ జైభీం సొసైటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఆసుపత్రి సిబ్బందికి జీతాలు ఇవ్వకపోగా, ఈఎస్ఐ, పీఎఫ్ సొమ్ము జమ చేయడం లేదనే ఆరోపణలున్నాయి. అసలు వివరాలు కూడా ఏమీ ఇవ్వడం లేదు, 2023 నుంచి పని చేస్తున్న వారి వేతనాలకు సంబంధించి ఎలాంటి స్లిప్పులు ఇవ్వడం లేదంటున్నారు. అధికారులు ఏజెన్సీ నిర్వాహకులకు సహక రిస్తూ చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు.

● వంద మందికి పైగా..

జిల్లా వ్యాప్తంగా సుమారు వంద మందికి పైగా పలు ఆసుపత్రుల్లో ఔట్ సోర్సింగ్ ప్రాదిపదికన శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్‌లుగా పని చేస్తున్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి, జైనూరు, తిర్యాణి, సిర్పూర్ (టి), బెజ్జూ రు, వాంకిడి ఆసుపత్రుల్లో పలు ఏజెన్సీల కింద వంద మందికిపైగా పని చేస్తున్నారు. వీరిలో కొంత మంది కాంట్రాక్టర్లు పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు జమ చేయడం లేదు. జైనూరు, సిర్పూర్(టి)లోని కార్మికు లకు కొంత మేర జమ చేసినా ఇంకా బకాయి లున్నాయని చెబుతున్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి, ఆసిఫాబాద్, మెడికల్ కాలేజి, తిర్యాణి, బెజ్జూరులో భీం సొసైటీ ఏజెన్సీ కింద పని చేసే కార్మికులకు సొసైటీ ఏజెన్సీ కాంట్రా క్టర్ ఈఎస్ఐ, పీఎఫ్ కోట్లల్లో బకాయిలు ఉన్నట్లు కార్మిక సంఘ నాయకులు ఆరోపిస్తు విధులు బహిష్కరిస్తున్నారు. ఆసుపత్రి ఎదుట ధర్నా చేపడుతున్నారు.

నాలుగు నెలలుగా వేతనాలు లేవు..

- సాయి, ఔట్ సోర్సింగ్ కార్మికుడు. కాగజ్‌నగర్ ఏరియా ఆసుపత్రి



నాలుగు నెలలుగా జీతాలు రావడం లేదు. ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సంబంధిత కాంట్రా క్టర్ జీతాలు రాలేదని అడిగితే నిర్లక్ష్యంగా సమాధా నం ఇస్తున్నారు. ఇప్పటికే చాలీచాలనీ వేతనాలతో ఇబ్బందులు పడుతున్నాం. ఇవి కూడా నెలనెలా రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది.

ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి..

- బోగె ఉపేందర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి



ఔట్ సోర్సింగ్ కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్ స్వాహా చేసిన వారి ఏజెన్సీలపై అధి కారులు కఠిన చర్యలు తీసుకోవాలి. కోట్లాది రూపాయల స్కాం చేసిన జైభీం సొసైటీ ఏజెన్సీ కాంట్రాక్టర్‌పై విచారణ జరిపిం చాలి. ఈ విషయంలో కలెక్టర్‌కు పలు మార్లు విన్న వించినా ప్రయోజనం లేదు. అధికారులు విచారణ చేపట్టి పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి. లేకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తాం.

కుమరం భీం ప్రాజెక్టు రెండు గేట్ల ఎత్తివేత

● నీటి మట్టం 237.10 మీటర్లకు చేరిక



కుమరం భీం ప్రాజెక్టు ద్వారా నీటిని వదులుతున్న అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్/ఆసిఫాబాద్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఎగువన కురుస్తు న్న వర్షాలకు మండలంలోని కుమరం భీం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 243 మీటర్లు కాగా 237.10 మీటర్లకు చేరుకున్నది. ప్రాజెక్టులోకి 574 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు రెండు గేట్లు పైకి ఎత్తి 1,210 క్యూసెక్కుటల వరద నీరు బయటకు వదులుతున్నారు. పెద్దవాగు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా జిల్లాలో ఆదివారం ఓ మోస్తరు వర్షం కురిసింది. మధ్యాహ్నం ఆకాశం మేఘావృతమై సాయంత్రం వర్షం కురిసింది. బెజ్జూరులో అత్యధికంగా 16.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. లింగాపూర్‌లో 6.8, వాంకిడిలో 6.3, సిర్పూర్(టి)లో 1.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. మిగిలా మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది.

నేడు ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడి రాక

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ పర్యటించనున్నారని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్సీ బస్తీని మధ్యాహ్నం 12 గంటలకు సందర్శించనున్నారని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

కాగజ్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయిన బాలుడిని పోలీసులు ఆదివారం గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. మంచిర్యాల నుంచి కాగజ్‌నగర్‌కు తల్లితో వచ్చిన హర్ష ఆడుకుంటూ ఆదివారం దారి తప్పిపోయారు. కుటుంబ సభ్యులు కాలనీ అంతా వెతికినా ఆచూకీ లభించలేదు. మార్కెట్‌లో కన్పించిన హర్షను బ్లూకోల్ట్స్ సిబ్బంది వాకాబు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీఐ ప్రేంకుమార్ సూచనల మేరకు తల్లిదండ్రులకు అప్పగించారు.

మరుగుదొడ్ల ప్రారంభమెప్పుడు?



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న మరుగుదొడ్లు

సిర్పూర్(టి), ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వారసంతలో నిర్మించిన మరుగుదొడ్లను అధికారులు ప్రారంభించడం లేదు. ఆరు నెలల క్రితం ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.3 లక్షల నిధులతో సంతకు వచ్చే వ్యాపారులకు, ప్రజలకు సౌకర్యార్థం స్వచ్ఛ భారత్ గ్రామీణ్ సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. పనులు పూర్తై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రారం భించడం లేదు. సంతకు వచ్చే వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి మరుగుదొడ్లు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మలి దశ ఉద్యమం చేపడుతాం


- మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యాంరావు



మాట్లాడుతున్న మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంరావు

కాగజ్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మాలి కులస్థులకు ఎస్టీ హోదా కల్పించేంత వరకు మలి దశ ఉద్యమం చేపడుతామని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యాంరావు అన్నారు. తిలక్‌నగర్‌లో జ్యోతిబాపూలే భవనంలో మాలీ సంక్షేమ రాష్ట్ర, జిల్లా సంఘం నాయకులతో కలిసి ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలి కులస్థులను ఎస్టీ జాబితాలో వెంటనే చేర్చాలన్నారు. గత ప్రభుత్వం 2022లో అసెంబ్లీ సాక్షిగా మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానం చేసినట్లు వివరించారు. కానీ కేంద్రం ఇంత వరకు ఈ సమస్యను పట్టించుకోవటం లేదన్నారు. ఈ విషయంలో ఎంపీలు స్పందించి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. లేని పక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని అన్నారు. తమ సమస్యను పరిష్కరించుకుంటే త్వరలోనే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపడుతామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమకు న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, ఉపాధ్యక్షుడు నాందేవ్, కోశాధికారి మాధవి, హన్మంతు, కుమరం భీం జిల్లా అధ్యక్షుడు వాసు, ఉపాధ్యక్షులు గోపాల్, శ్రీనివాస్ పూలే సేవా సమితి అధ్యక్షుడు తిరుపతి, పోచయ్య, విజయ్ పాండురంగ్, శ్రీనివాస్, అర్జున్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు సన్మానం



రిటైర్డ్ ఆర్మీ జవాన్ సుశాంత్‌బర్మన్‌ను సన్మానిస్తున్న సభ్యులు

కాగజ్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్మీలో జవానుగా విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ పొందిన జవాన్ సుశాంత్ బర్మన్‌ను ఆదివారం రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కె శివకుమార్ మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన సేవలు అభినం దనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పియూష్, పాపయ్య, విజయ్‌కుమార్, నరేందర్, శివపాద, ముఖేష్ సింగ్, రాబిన్ హల్దర్ పాల్గొన్నారు.

పెరిగిన నిరుద్యోగం

దళిత సంఘం వ్యవస్థాపకుడు ఈర్ల సునీల్

కాగజ్‌నగర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): కాగజన్‌నగర్ ప్రాంతంలో పేరొందిన సర్‌సిల్క్ మిల్లు మూత పడడంతో నిరుద్యోగ సమస్య పెరిగిందని దళిత సంఘం వ్యవస్థాపకుడు ఈర్ల సునీల్ అన్నారు. స్థానికంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాగజ్‌నగర్ పట్టణానికి సోమవారం రానున్న జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్ పర్యటన విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రాంతంలో పేరొందిన సర్‌సిల్క్ మిల్లు మూత పడడంతో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. ఎస్పీఎంలో కూడా స్థానికులు ఉద్యోగ అవకాశాలు లేకుండా ఉందన్నారు. స్థానికేతరులకు అవకాశాలిస్తున్నారని తెలిపారు. సమావేశంలో ప్రదీప్, రమేష్, రాజేష్, సురేందర్,తిరుపతి, లక్ష్మణ్; ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో కుక్కలు.. ఇళ్లపై కోతులు



రోడ్డుపై తిరుగుతున్న కుక్కలు

వాంకిడి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ఓ వైపు కుక్కలు దడ పుట్టిస్తుంటే మరో వైపు కోతులు ఇళ్ల పరిసర ప్రాంతాల్లో సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచే స్తున్నాయి. వివిధ పనుల నిమిత్తం బయటకు రావాలన్నా, పోవాలన్నా కుక్కలు, కోతులు దాడి చేస్తాయని బెదిరిపోతున్నారు. సెలవు రోజు పిల్లలు బయటికి వెళ్లి ఆడుకోవాలంటేనే జంకుతున్నారు. కుక్క లు రోడ్లపై గుంపులుగా తిరుగుతుండడం వానరాలు ఇళ్లల్లో చొరబడుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రం లోని అంతర్జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై కుక్కలు గుంపులుగా తిరుగుతుండడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని కుక్కలు వాహనంపై వెళ్తున్న వారి వెంట బడుతుం డడంతో ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని బంబరా గ్రామంలో ఇటీవల వాన రాలు ఇళ్ల పరిసర ప్రాంతాల్లో ఐదుగురిపై దాడి చేయడంతో గాయాలయ్యాయి. పంచా యతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బంబారలో ఐదుగురిపై దాడి చేశాయి..

బంబార గ్రామంలో ఇటీవల కోతులు ఐదుగురిపై దాడి చేసి గాయపర్చాయి. ప్రతి రోజూ ఇళ్ల ముందు గుంపులు గుంపులుగా కోతులు చేరుతున్నాయి. ఇంటి పరిసరాల్లో ఉన్న వస్తువులను చిందరవందర చేస్తున్నాయి. రహదారి వెంట వెళ్తున్న వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. అధికారులను కోతులను పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకోవాలి

- పెట్‌కార్ వినోద్, బంబార మాజీ ఎంపీటీసీ

చెరువుకు చేరని చేపపిల్లలు



గత ఏడాది చేపపిల్లలను వదులుతున్న అధికారులు (ఫైల్)

సిర్పూర్(టి), ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే చేపపిల్లలు ఇంకా చెరువుకు చేరుకోలేదు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా చేపపిల్లలు అందుబాటులో లేక పోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. అదును దాటిన తర్వాత పంపిణీ చేస్తే అవి ఎదిగేందుకు సమయం లేక నష్టపోతే ప్రమాదం ఉందని చెబుతున్నారు. మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో సరిపడా నీరు ఉన్నా ఈ ఏడాది అధికారులు చేపపిల్లలను వదలడం లేదు. దీంతో మత్స్యకారుల కటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. మండల కేంద్రంలోని నాగమ్మ చెరువు 86 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువులో చేపపిల్లలపై ఆధార పడి 20 కుటుం బాలు జీవనం సాగిస్తున్నాయి. గత ఏడాది సుమారు రెండు లక్షల చేప పిల్లలు వివిధ రకాలు అధికారులు, నాయకులు జార విడిచారు. దీంతో మత్స్యకారులకు ఉపాధికి ఇబ్బంది లేకుండా పోయింది. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో మత్స్యకారుల కుటుంబాలు ఆందోళనకు గురువుతున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తాడిగూడలో నీటికి కటకట



బోరు వద్ద వేచి ఉన్న ఆదివాసీలు

జైనూర్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిషన్‌నాయక్‌తండా (చింతకర్ర) గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిగూడలో నీటి కటకట ఏర్పడింది. తాగునీటి కోసం ఆదివాసీలు పడరాని పాట్లు పడుతున్నారు. గత్యంతరం లేక వాగు నీటిని తాగుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 20 ఆదివాసీ కుటుంబాలు నివసిస్తున్నాయి. గ్రామంలో సుమారు 130 మంది ఓటర్లు ఉన్నారు. సుమారు 2 వందలకు పైగా జనాభా ఉంది. గతంలో ఆదివాసీ కుటుంబాలకు తాగునీటి కోసం రెండు బోరింగులు అధికారులు ఏర్పాటు చేశారు. అందులో ఒకటి పని చేయడం లేదని, అధికారులకు చెప్పినా మరమ్మతులు చేపట్టడం లేదని తాడిగూడ ఆదివాసీలు చెబుతున్నారు. బోరు బావి ఉన్నప్పటికి మోటారు చెడిపోయిందని వాపోతున్నారు. దీంతో తాగునీటి కోసం ఉన్న ఒకే ఒక బోరింగు వద్ద క్యూ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు వాపోతున్నారు. బోరింగు వద్ద గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితిలో గత్యంతరం లేక ప్రక్కన ఉన్న వాగు నుంచి చెలిమె నీటిని తెచ్చుకుని తాగుతున్నామని గ్రామస్థులు ఇస్రు, పెందుర్ కేశవ్‌రావ్ తెలిపారు. మిషన్ భగీరథ నీరు అప్పుడప్పుడు సరఫరా చేస్తున్నారని, అది కూడా సమయానికి రావడం లేదని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి గ్రామంలో మరో బోరింగును మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆదివాసీలు కోరుతున్నారు.

ఆసక్తి కలిగించి.. పోటీలో నిలిపి

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులకు ప్రయోగాలపై ఆసక్తి కలిగించడం ద్వారా వారు పోటీలో పాల్గొని బహుమతులు అందుకునేలా పాటుపడుతున్నారు. కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వడ్లూరి రాజేష్ పాఠాలు బోధించడమే కాదు సమాజ హితాన్ని కోరి పలు కార్యక్రమాలు చేపట్టి ప్రముఖులతో అభినందనలు అందుకుంటు న్నారు. విద్యార్థులను క్షేత్ర పర్యటనలకు తీసుకువెళ్లి సహజ వాతావరణంలో ప్రకృతిలో స్వయం అనుభూతి కల్గించేలా చేయడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. సైన్స్ డ్రామా, సెమినార్ చెకుముకి లాంటి రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులను పాల్గొనేలా చేయడం ద్వారా ఎస్‌సీఆర్టీ డైరెక్టర్‌చే మన్ననలు పొందారు. స్వీయ ప్రేరణ వక్తగా ఇంపాక్ట్ ఫౌండేషన్ గంప నాగేశ్వర్ ద్వారా సర్టిఫైడ్ ట్రైనర్‌గా గుర్తింపు పొందారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రేరణ తరగతులు నిర్వహించి జిల్లా కలెక్టర్ మన్ననలు పొందారు. పలు స్వచ్చంద సంస్థలతో నోటు పుస్తకాలను విద్యార్థులకు ఇప్పించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడానికి కథలు బోధిస్తున్నారు.ఈయన అందించిన ఉత్తమ సేవలకు 2022లో ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందారు.నేషనల్ గ్రీన్‌కార్ప్స్ ఈ కార్యక్రమంలో బాంగా విద్యార్థులతో వరినాట్లు చేయించారు. హరితహరంలో విద్యార్థులను బాగస్వాములను చేసినందుకు 2023లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.



ప్రయోగాలపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు రాజేష్

పొంచి ఉన్న ప్రమాదం

● కోతకు గురైన రోడ్డుపై రాకపోకలకు అవస్థలు



కల్వర్టు వద్ద కోతకు గురైన రోడ్డు

కెరమెరి, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అనార్‌పల్లి (బోగుడగూడ) గ్రామం వద్ద ప్రధాన రోడ్డు కల్వర్టు వద్ద కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కల్వర్టు వద్ద ఓ వైపు మట్టి ఇటీవల కురిసన వర్షాలకు కొట్టుకు పోయింది. ఈ రోడ్డు గుండా కెరమెరి- ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్ మండలంలోని పలు గ్రామాలకు వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు కల్వర్టు వద్ద మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.